క్లుప్తంగా

26న మెగా ఇన్నోవేషన్ సైన్స్ ఎక్స్‌పో



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో వెంకటేశ్వరరావు

పోలాకి: మండలంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో ఈనెల 26 వతేదీన మెగా ఇన్నోవేషన్ సైన్స్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ మెట్ట జనార్దనరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను డీఈవో వెంకటేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో కోడింగ్ ఆధారిత ఇన్నోవేషన్ ప్రాజెక్ట్‌లను విద్యార్థులచే తయారుచేసి కార్యక్రమంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

శివాలయం నిర్మాణానికి రూ. 50 వేల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న సూర్యనారాయణ

కొత్తూరు: మెట్టూరు బిట్–2 ఆర్ఆర్ కాలనీలో శివాలయం నిర్మాణానికి పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధి, సర్పంచ్ యర్లంకి ధర్మారావుకు శుక్రవారం అందజేశారు. సూర్యనారాయణను నిర్మాణ కమిటీ సభ్యులు అభినందించారు.

క్రైస్తవ కీర్తనలు ఆవిష్కరణ



క్రైస్తవ కీర్తనలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జలుమూరు: నిజ స్నేహితుడు..శాంతి స్వరూపుడు, ప్రేమ మయుడు ఏసయ్య అని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.డానియేల్ అన్నారు. శ్రమ దినాలు కార్యక్రమాల్లో భాగంగా సీతారాంపురం చర్చి పాస్టర్ తమ్మినేని రవిబాబు రాసిన ఏడు కీర్తనలను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. పుస్తక రూపంలో ప్లేవుడ్ సీట్లపై కీర్తనలు రాసి క్రైసవ సోదరులకు అంకితం చేసినట్లు పాస్టర్ రవిబాబు తెలిపారు. దీనికి ముందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సక్రమంగా ప్రీ ఫైనల్ పరీక్షలు



పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో శాంతారావు

నరసన్నపేట: పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈవో శాంతారావు అన్నారు. పరీక్షలపై విద్యార్థులకు పూర్తి అవగాహన వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. నరసన్నపేటలో ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ, ప్రవేటు స్కూళ్లకు శుక్రవారం వెళ్లి పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పేపర్లలో తప్పొప్పులు చూసి మార్కులు వేయాలని.. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

గిరిజనులు హక్కులు తెలుసుకోవాలి

మెళియాపుట్టి: గిరిజనులు వారికి ఉన్న హక్కలను తెలుసుకోవాలని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యుడు నాగరాజు అన్నారు. ఇల్లాయిపురం గ్రామంలో గిరిజన హక్కులపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ చిరంజీవిరావు, ఏరియా కోఆర్డినేటర్ జగన్నాథం మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు పోడుపట్టాలు పొందడం, అటవీహక్కులు, చిల్లర ఫలసాయం, చేపలు పట్టుకునే హక్కుల గురించి వివరించారు. హక్కల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేశారు. గొడ్డ, అనంతగిరి, మూలనేలబొంతు, కొత్తపేట, రింపి గ్రామాల ప్రజలు హాజరయ్యారు. మొబలైజర్స్ కల్యాణి, హరిశ్చంద్రరావు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు అందజేత



సైకిళ్లను అందుకుంటున్న విద్యార్థులు

పొందూరు: తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 22 మంది పేద విద్యార్థులకు గ్లోబల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో సైకిళ్లను శుక్రవారం అందించారు. గ్లోబల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి రెల్ల శ్రీనివాసరావు, అమెరికాకు చెందిన ప్రముఖ మోటివేటర్ డేవిడ్‌కోల్ సైకిళ్ల కోసం రూ. 1.30 లక్షలు అందించారు. సైకిళ్లను హెచ్ఎం కంఠయ్య చేతులు మీదుగా శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు.

సంక్షేమ పాలనతో ప్రజల్లో ఆనందం



వృద్ధుడుకి బ్రోచర్ అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- లోలుగులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పొందూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరిస్తుండటంతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ప్రజాదరణ పొందిందని చెప్పారు. మండలంలోని లోలుగు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని పథకాలను తెలియజేశారు. చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతుండటంతో జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేరువ చేసిందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు అందాలన్నా, అవినీతి రహిత పరిపాలనా కావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని కోరారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల వర్తింపు కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, నాయకులు కిల్లన సూర్యారావు, కిల్లి నాగేశ్వరరావు, లోలుగు లక్ష్మున్నాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



హిరమండలం: ఆరోగ్య సురక్ష కార్డుదారులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బూర్జ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదని మండల వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తినాయుడు అన్నారు. కొరగాం గ్రామ సచివాలయం పరిధి వైకుంఠపురం, కొరగాం, తమ్మినాయుడుపేట గ్రామాల కోసం శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. గత ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పెషలిస్టు వైద్యులు రోగలను పరీక్షించి మందులు అందజేశారు. అక్కులపేట పీహెచ్‌సీ వైద్యులు బి.వసంత, కె.మీనాకుమారి, వైకుంఠపురం గ్రామ సర్పంచ్ బొడ్డేపల్లి వెంకటసత్యం, నాయకులు శ్రీరామ్మూర్తి, ఎం.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

గురండిలో..

కొత్తూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గురండి సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు అన్నారు. గ్రామంలో నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఇంటివద్దకే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్టు ఈవో బుజ్జిబాబు తెలిపారు. వైద్య నిపుణులు ధర్మాన కిశోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మెళియాపుట్టి: రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

మెళియాపుట్టి: రాష్ట్రప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మారుమూల పల్లెలు, గిరిశిఖర గ్రామాల్లో సైతం ఇళ్ల వద్దకే వెళ్లి అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరజాడ పీహెచ్‌సీ వైద్యురాలు నాగలక్ష్మి అన్నారు. పరశురాంపురం సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 348 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జనరల్ మెడిసిన్ డాక్టర్ గణేష్ ఉన్నారు.

–హిరమండలం: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మహాలక్ష్మిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని స్థానిక సర్పంచ్ వి.చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు అందించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాటు పడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజారోగ్యాన్ని పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష కార్డులను అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ పాల్గొన్నారు.



బూర్జ: రోగుల వివరాలు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



కొత్తూరు: రోగులకు మందులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు అభినందన



పతకాలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు, సిబ్బంది

పాతపట్నం: జాతీయస్థాయిలో ప్రతిభ పరీక్షల్లో పాతపట్నంలోని అమరజ్యోతి పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రధానోపాధ్యాయుడు ఎం.సోమేశ్వరావు శుక్రవారం తెలిపారు. ప్రతిభ కనబర్చిన పది మంది విద్యార్థులు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇటీవల నేషనల్ ఆస్ట్రోలజీ, సైన్సు ఒలింపాడ్(ఎన్ఏఎస్ఓ) సంస్థ నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో నాలుగు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని లెవెల్ ఒన్ ఫలితాల్లో విజయం సాధించి..లెవల్–2కు అర్హత సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటలో శనివారం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు బుధవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు–నేడు నిధులతో జరిగిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నిర్మించిన రోడ్డు, పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ కినిక్ భవనం, సచివాలయ భవనం, లక్ష్మన్నపేటలో సీసీరోడ్డు, శివనగర్‌కాలనీలో సీసీ డ్రైన్, దేశవానిపేటలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, వజ్రంపేటలో సీసీ రోడ్డు, గాంధీనగర్‌లో గోరువాని చెరువుకు నిర్మించిన మెట్లను ప్రారంభిస్తారని వివరించారు.

అంబేడ్కర్ వర్సిటీలో అక్రమాలపై విచారణ చేయాలి

- స్పీకర్ తమ్మినేనికి దళిత సంఘాలు ఫిర్యాదు



స్పీకర్ తమ్మినేనికి వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

ఆమదాలవలస రూరల్: ఎచ్చెర్లలోని బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ స్పీకర్ తమ్మినేని సీతారాంను శుక్రవారం ఆమదాలవలసలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పాలక మండలి అనుమతులు లేకుండా, నోటిఫికేషన్ విడుదల చేయకుండానే సిఫార్సులతో అడ్డగోలు నియామకాలు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వర్సిటీల్లో అంబేడ్కర్ చైర్ నెలకొల్పడంలో విఫలమయ్యారని, దేశంలోని 24 రాష్ట్రాల్లో ఉన్న యూనివర్సిటీల్లో అంబేడ్కర్ చైర్‌లు ఉన్నాయని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఏయూలో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడంలేదని చెప్పడానికి అడ్డుగోలు నియామకాలే నిదర్శనమన్నారు. స్పీకర్‌ను కలిసిన వారిలో సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లేపల్లి రామ్‌గోపాల్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర్, సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, అంబేడ్కర్ చైర్ సాధన సమితి కన్వీనర్ టొంపల రమణ, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బైరీ ధనరాజ్, సమతా సైనిక దళ్ జిల్లా నాయకుడు వన్నాలి లక్ష్మీనారాయణ, అంబేడ్కర్ యువ సేన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి సీతారాం ఉన్నారు.

నేడు పురుషోత్తపురంలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామంలో స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం పర్యటిస్తారు. ఈ మేరకు ఆమదాలవలసలోని క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రక్షిత మంచినీటి పథకాన్ని స్పీకర్ ప్రారంభిస్తారు. అనంతరం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

8 కేంద్రాల్లో గ్రూపు–2 పరీక్షలు

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటలో ఎనిమిది కేంద్రాల్లో గ్రూపు–2 పరీక్షలు ఆదివారం జరుగుతాయని తహసీల్దార్ పి.కనకారావు శుక్రవారం తెలిపారు. జ్ఞానజ్యోతి జూనియర్, డిగ్రీ కళాశాల, పద్మావతి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, డీఆర్ఎన్, ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల, నారాయణ, శర్వాణీ స్కూళ్లలో సెంటర్లు మంజూరైనట్టు పేర్కొన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అభ్యర్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

ప్రత్తిపాటికి సేవారత్న అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న ప్రసాదరావు

సరుబుజ్జిలి: మండలంలోని నందికొండ కాలనీకి చెందిన జిల్లా క్రైస్తవ మ్యారేజ్ రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావుకు సిక్కోలు సేవారత్న అవార్డు వరించింది. హైదరాబాద్ సెయింట్‌మేరీ స్టెల్లా కాలేజ్‌లో యూసీటీసీ క్రైస్తవ యూనివర్శిటీ నిబ్ కౌన్సిలర్ మార్టిన్‌లూథర్‌కాట్రగడ్డ.. ప్రసాదరావుకు అవార్డును శుక్రవారం ప్రదానం చేసి సత్కరించారు. ప్రసాదరావును క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు అభినందించారు.

సంక్షిప్తంగా..

భూ సర్వే వేగవంతం

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూమి రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారు ఎస్.రాణి అమ్మాజీ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సర్వే సిబ్బంది, వీఆర్వోలతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటి వరకు సర్వే పూర్తి చేసిన రెవెన్యూ గ్రామాల్లో సరిహద్దు రాళ్లు పాతడం, కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేయటం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే డ్రోన్ మ్యాపింగ్ చేసిన రెవెన్యూ గ్రామాల్లో సర్వే వేగవంతం చేయాలన్నారు. ఉప తహసీల్దారు రషీద్ ఆహ్మద్, మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య పాల్గొన్నారు.

ఎలక్షన్ డీటీగా ప్రవీణ్‌కుమార్

పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డీటీగా వమ్మి ప్రవీణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సంతబొమ్మాళి మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేసి డిప్యుటేషన్‌పై ఎలక్షన్ డీటీగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎలక్షన్ డీటీ ఎ.శైలజ మెళియాపుట్టి మండలానికి డిప్యుటేషన్‌పై వెళ్లారు.

సారాతో వ్యక్తి అరెస్టు

కొత్తూరు: మాతల గ్రామ కూడలి వద్ద శుక్రవారం స్థానిక ఎస్సై ఎం.ఎ.ఆహ్మద్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన పొననటి నానాజి అయిదు లీటర్ల సారాను తరలిస్తుండగా పట్టుబడినట్టు ఎస్సై చెప్పారు. సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

బీజేపీ ప్రజా పోరు యాత్ర

నరసన్నపేట: జమ్ము, తామరాపల్లి, కోమర్తి, దేవాది, సత్యవరం గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రజా పోరుయాత్రను శుక్రవారం నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, సహాయ కన్వీనర్ కరుకోల రామారావు, ఎస్సీ మోర్చస్టేట్ సభ్యులు డి.రాజకుమార్ పాల్గొన్నారు.

నేడు దేవాలయాల్లో పౌర్ణమి హారతులు

సరుబుజ్జిలి: మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రామమందిరాల్లో పౌర్ణమి హారతులు కార్యక్రమం చేపడుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు చింతాగ వరహాకృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట జరిగి నెల రోజులైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గిరిజనుల హక్కులపై అవగాహన

పాతపట్నం: గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారించే దిశగా ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.వి.రమణ అన్నారు. రంకిణి గ్రామంలో బ్రెడ్స్, వేదవాహిని ప్రాజెక్టు ఆధ్వర్యంలో గిరిజన హక్కులు, సమస్యలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ సింహాచలం మాట్లాడుతూ గిరిజనులకు ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. ప్రాజెక్టు ఫీల్డ్ కోఆర్డినేటర్లు రామచంద్రరావు, యోగేశ్వరరావు, సెక్రటరీ రాజేశ్వరీ, బురికిపేట, బగంతర, రంకిణి గ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

నిబంధనలు వ్యతిరేకించిన వారిపై కేసు నమోదు

జలుమూరు: చిన్న దూగాం పరిధి తిలారు జంక్షన్‌లో వెలిసిన లక్ష్మీనరసింహాస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిబంధనలను వ్యతిరేకించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదనరావు శుక్రవారం తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైక్ అనుమతి రద్దు చేసినట్లు డీఎస్పీ వెల్లడించిన నేపథ్యంలో ఉత్సవాలకు మైక్‌తోపాటు రేలా రేలా, రికార్డింగ్ డ్యాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించిన ఉత్సవ కమిటీపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయి పరిశీలన తరువాత ఇందులో ఎంతమంది ప్రమేయం ఉందన్నది గుర్తించి వారి పేర్లు కూడా వెల్లడిస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



మాకివలసలో కుళాయి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: అభివృద్ధి, సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నరసన్నపేట శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేసే పనులకు శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు, సచివాలయ, రైతు భరోసా కేంద్రాల వ్యవస్థలను ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అర్హత లేని జన్మభూమి కమిటీ సభ్యులు ఆ పార్టీ జెండా మోసిన వారికి, ఆ పార్టీ జెండాలు ఇంటిపై కట్టుకునే వారికి సంక్షేమ పథకాలు అందించారని.. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో భాగంగా మాకివలసలోరూ 28.8 లక్షలు, గోపాలపురంలో రూ 22.4 లక్షలు, కొత్తూరు లో 27.7 లక్షలు, కుమ్మరిగుంటలో రూ 58.6 లక్షలు, సోమయ్యపేటలో రూ. 8 లక్షలు, సింగంవలసలో రూ. 15 లక్షలు, బొంగడిపేటలో రూ. 8.6 లక్షలు, కిడిమిలో రూ. 8 లక్షలు, పొప్పంగిలో రూ. 8 లక్షలు, కురిడింగిలో రూ. 18.2 లక్షలు, బొంతులో రూ. 19.2 లక్షలు, మొదిలి కొత్తూరులో రూ. 29.9 లక్షలు, కొత్తపేటలో రూ. 8 లక్షలు, మర్రిపాడులో రూ. 10.7 లక్షలు, గొల్లపేటలో రూ. 8.6 లక్షలతో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రావాడ జ్ఞానేశ్వరి, సర్పంచ్‌లు శంకరబాబు, సాగిపల్లి దండాశి, జన్ని అనిరుద్రుడు, జన్ని సంధ్య, బాడాన కృష్ణారావు, కొండాల బాబూరావు, ఇస్సై షణ్ముఖరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి నిక్కు రాజశేఖర్, నాయకులు పల్లి కృష్ణారావు, రావాడ శ్రీనివాసరావు, తాడేల రామదాస్, రావాడ భాస్కరరావు, యాళ్ల శ్యామసుందరరావు, రెడ్డి పాపయ్య, కత్తిరి మోహనదాస్, రోణంకి ప్రభావతి, నక్క రామరాజు, మామిడి కాంతారావు, గొర్లె ఢిల్లీరావు, కూన అప్పన్న, పొన్నాన హరి ప్రసాద్ ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

పాతపట్నం: పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదవుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పి.సూర్యనారయణ అన్నారు. లాబర ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు, బందన శ్రీనివాసరావు, ఎం.వెంకటరావు, నారాయణరావు, టి.ప్రసాదరావు, ఆనందరావు, సందీశ్వరరావు, కన్నయ్య, సింహచలం ఉన్నారు.

పాఠశాల సందర్శన



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రాంబాబు

హిరమండలం: విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈవో రాంబాబు అన్నారు. శుక్రవారం మర్రిగూడ గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలన్నారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. శతశాతం ఉత్తీర్ణత దిశగా కృషిచేయాలన్నారు.

భక్తి శ్రద్ధలతో రామాలయ ప్రతిష్ట

ఎల్.ఎన్.పేట: రావిచెంద్రి గ్రామంలో నిర్మించిన కోదండ రామాలయ ప్రతిష్ట మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి వేదపారాయణ, నిత్యపూజ, సీతామహాలక్ష్మీదేవికి సామూహిక కుంకుమార్చనలు తదితర పూజలు నిర్వహించామని ప్రధాన పురోహితులు వనమాలి వెంకట రాజేశ్వర శర్మ, కామేశ్వర శర్మలు తెలిపారు.

ప్రారంభమైన ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట

సారవకోట: అద్దపనస గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. గురువారం సాయంత్రం విగ్రహాలకు గ్రామదర్శన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హోమం, ఇతర పూజా కార్యక్రమాలు చేపట్టి శనివారం నాడు స్వామి వారి ఆలయ, విగ్రహా ప్రతిష్ఠా కార్యక్రమాలను టీటీడీ ఆగమ పండితులు అక్కాజ్యోషుల రమేష్ శర్మ చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.